RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం..

ఆఫ్ ప్రజలు



ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | బుధవారం, నవంబరు 11, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 178 | పేజీలు: 8 | వెల : రూ.1



ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

పలు భారీ పరిశ్రమలు, ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు ఆమోదం.. వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్

అమరావతి, నవంబర్ 10 (వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో భారీ పరిశ్రమలు, ఏఐ డేటా సెంటర్లు, బ్యాటరీ తయారీ యూనిట్లు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌పై మంత్రివర్గం చర్చించింది. ఈ సదస్సు ద్వారా భారీ పెట్టుబడులు, అంతర్జాతీయ కంపెనీల భాగస్వామ్యాన్ని ఆకర్షించే అంశాలపై సమీక్షించింది.

కీలక పరిశ్రమలకు ఆమోదం

- రాంబిల్లిలో రూ.570 కోట్లతో ఈప్యాక్ డేటా సెంటర్ పరికరాల తయారీ పరిశ్రమ.
- నాయుడుపేటలో రూ.4,000 కోట్లతో కార్బన్ కాస్మో బ్యాటరీ తయారీ పరిశ్రమ.
- తిరుపతిలో రూ.700 కోట్లతో డిక్సన్ టెక్నాలజీస్ పరిశ్రమ.
- భీమిలి అమనంలో రూ.31,387 కోట్లతో ఏఎం ఇంటెలిజెన్స్

(మిగతా 2వ పేజీలో)

వెయ్యి గ్రామాల మైలురాయిని దాటిన సమగ్ర భూ రీసర్వే

భూ యజమానుల ప్రయోజనాలకే ప్రాధాన్యత.. పారదర్శకంగా సర్వే నిర్వహించాలని మంత్రి పొంగులేటి ఆదేశం

సర్వే అనంతరం భూ యజమానులకు నోటీసులు.. అభ్యంతరాల స్వీకరణకు అవకాశం।

చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో భూ వివాదాలకు కారణం కాకూడదని స్పష్టీకరణ



హైదరాబాద్, నవంబర్ 10 (వాయిస్ టుడే): రాష్ట్రంలో తరతరాలుగా కొనసాగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను పార దర్శకంగా, శాస్త్రీయంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో భూ యజమానుల హక్కులు, అభిప్రాయాలు, ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూ రీసర్వే పురోగతిపై మంగళవారం సచివాలయంలో రెవెన్యూ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, రైతుల స్పందన, సాంకేతిక అంశాలు, సర్వే సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. సర్వేలో పాల్గొంటున్న సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, తొలి దశలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో జిల్లాకు 70 గ్రామాల చొప్పున మొత్తం 2,720 గ్రామాలను ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా ఈ ప్రక్రియలో చేర్చినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు వెయ్యి గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ ప్రారంభ దశలను దాటగా, 416 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వివరించారు. 125 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. సర్వే వేగంతో పాటు నాణ్యత, పారదర్శకత, కచ్చితత్వానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

రెవెన్యూ రికార్డుల ఆధారంగానే సర్వే

గ్రామాల్లో సర్వే ప్రారంభించే ముందు సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. భూముల విస్తీర్ణం, హక్కులు, సరిహద్దులకు సంబంధించిన వివరాలను సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతే క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సంబంధిత భూ యజమానులకు తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సర్వేలో నమోదైన వివరాలను పరిశీలించుకునేందుకు, అభ్యంతరాలు లేదా అభిప్రాయాలు తెలియజేసేందుకు తగిన అవకాశం కల్పించాలన్నారు. అందిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు.

రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

సర్వే విధానం, నోటీసుల జారీ, అభ్యంతరాల నమోదు, పరిష్కార ప్రక్రియపై గ్రామస్థాయిలో రైతులు, భూ యజమానులకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. సర్వే విషయంలో ఎలాంటి అపోహలు, అనుమానాలు తలెత్తకుండా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

చిన్న పొరపాటు కూడా వివాదానికి దారితీయకూడదు

సర్వే ప్రారంభ దశలోనే గుర్తించిన చిన్నచిన్న పొరపాట్లు, లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని మంత్రి సూచించారు. ఒక్క చిన్న తప్పిదం కూడా భవిష్యత్తులో భూ వివాదాలకు కారణం కాకూడదని స్పష్టం చేశారు. భూ యజమానుల సంతృప్తి, వారికి న్యాయం జరగడమే సర్వే విజయానికి ప్రామాణికంగా ఉండాలన్నారు.

భూదార్ కేటాయింపును వేగవంతం చేయాలి

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి భూమికి ఆధార్ తరహాలో ప్రత్యేక గుర్తింపు కల్పించే భూదార్ నంబర్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూముల హక్కులు, విస్తీర్ణం, సరిహద్దులకు సంబంధించి స్పష్టమైన రికార్డులు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్

భూ రీసర్వే పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. జిల్లా వారీగా పురోగతిని సమీక్షించి తదుపరి కార్యాచరణపై ఆదేశాలు ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జాయింట్ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



వాయిస్ ఆఫ్ ప్రజలు

మంగళవారం, నవంబరు 10, 2026

మహిళల భద్రతకు భరోసా కేంద్రం అండ

సైబరాబాద్‌లో నూతన భరోసా కేంద్రం ప్రారంభం
వైద్య, న్యాయ, మానసిక కౌన్సెలింగ్ సేవలు ఒకే చోట: డీజీపీ సీవీ ఆనంద్
ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి నవంబర్ 26 నుంచి 'సైబరాబాద్ మూవ్స్' సమావేశాలు



హైదరాబాద్, నవంబర్ 10 (వాయిస్ టుడే): మహిళలు, బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో సైబరాబాద్‌లో నూతనంగా నిర్మించిన భరోసా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. మహిళలు, బాలికలపై లైంగిక దాడులు, ఇతర నేరాలకు గురైన బాధితులకు వైద్య పరీక్షలు, మానసిక కౌన్సెలింగ్, న్యాయ సహాయం వంటి సేవలను ఒకే వేదికపై అందించనున్నట్లు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. భరోసా కేంద్రం నిర్మాణం పూర్తికావడానికి ఏడేళ్లు పట్టిందని, సుదీర్ఘ నిరీక్షణ అనంతరం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే ప్రత్యేక విధానంలో భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. బాధితులకు పోలీసు సహాయంతో పాటు మానసికంగా కోలుకునేందుకు కౌన్సెలింగ్ అందించడం ఈ కేంద్రాల ప్రత్యేకత అని వివరించారు. వైద్య, న్యాయ సేవలు ఒకేచోట లభించడం వల్ల దర్యాప్తు, న్యాయ ప్రక్రియ మరింత సమర్థంగా సాగుతాయని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రత్యేక పోక్సో కోర్టు ఏర్పాటు కూడా నేరస్తులకు శిక్షలు పడేందుకు దోహదపడుతోందన్నారు.

మహిళల భద్రతలో సంస్థల భాగస్వామ్యం

సైబరాబాద్ పరిధిలో మహిళల భద్రతకు సెక్యూరిటీ కౌన్సిల్ ఫర్ సైబరాబాద్ (ఎస్‌సీఎస్‌సీ) అందిస్తున్న సహకారాన్ని డీజీపీ అభినందించారు. భరోసా కేంద్రం నిర్మాణానికి రహేజా డైరెక్టర్ శ్రావణ్ ఆర్థిక సహకారం అందించడాన్ని ప్రశంసించారు. గతంలోనూ మహిళల భద్రతకు సంబంధించిన పలు కార్యక్రమాలకు ఎస్‌సీఎస్‌సీ మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు. 2013 మేలో జరిగిన రెండు అత్యాచార ఘటనలను ప్రస్తావించిన డీజీపీ.. అప్పట్లో చిన్న ఆధారంతోనే దర్యాప్తులో కీలక పురోగతి సాధించినట్లు వివరించారు. వాటిలో ఒకటి అభయ కేసుగా గుర్తింపు పొందిందన్నారు. మహిళల భద్రత కోసం ఐటీ సంస్థలు సామాజిక బాధ్యతతో మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ట్రాఫిక్ సమస్యకు వినూత్న పరిష్కారాలు

సైబరాబాద్ పరిధిలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతోందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ముఖ్యంగా ఐటీ సంస్థలు, ఆసుపత్రులు ఉన్న ప్రాంతాల్లో రద్దీ సమయాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ సమస్యకు ఆచరణాత్మక పరిష్కారాలు కనుగొనేందుకు నవంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు 'సైబరాబాద్ మూవ్స్' పేరుతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఐటీ కంపెనీలు, ఆసుపత్రులు, కార్పొరేట్ సంస్థలు, బస్సు రవాణా నిర్వాహకులు, ఎస్‌సీఎస్‌సీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్‌పూలింగ్, ప్రజా రవాణా వినియోగం, ఉద్యోగుల ప్రయాణ సమయాల నిర్వహణ వంటి అంశాలపై వినూత్న ప్రతిపాదనలు చేయాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణకు కొత్త ప్రయోగాలు చేసేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని, ఆచరణాత్మక సూచనలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలని సూచించారు. పోలీసు పాఠశాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరించాలని డీజీపీ కోరారు.

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా
సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత
వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం



హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వంపై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత.. 29 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు తీవ్ర చలిగాలులు
కొన్ని జిల్లాల్లో 12 డిగ్రీల వరకు పడిపోనున్న రాత్రి ఉష్ణోగ్రతలు
ఈశాన్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులే ఉష్ణోగ్రతల పతనానికి కారణం



తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతుండటంతో ప్రజలు చలికి వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో చలిగాలుల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 29 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం... జోగులాంబ గద్వాల, ఖమ్మం, సూర్యాపేట, జనగామ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా సంగారెడ్డి, మెదక్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, వనపర్తి జిల్లాల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని, అక్కడ ఉష్ణోగ్రతలు దాదాపు 12 డిగ్రీల వరకు పడిపోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలోని నేరెడుగొండలో అత్యల్పంగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డైంది. దేశంలోని ఈశాన్య ప్రాంతాల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న చల్లని గాలుల ప్రభావం వల్లే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ మూడు రోజుల పాటు తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశముంది. దీనివల్ల దృశ్యమానత (విజిబిలిటీ) తగ్గి రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, అటవీ మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు ఉదయం వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో క్యాట్-3 సదుపాయం..
పొగమంచు వేళ విమానాలకు ఊరట

హైదరాబాద్ విమానాశ్రయం రన్‌వే 09 క్యాట్-3 స్థాయికి విజయవంతంగా అప్‌గ్రేడ్
దట్టమైన పొగమంచు, తక్కువ విజిబిలిటీ ఉన్నా సురక్షితంగా సాగనున్న రాకపోకలు
విమానాల దారిమళ్లింపులు, సర్వీసుల ఆలస్యానికి ఇకపై చెక్
లైటింగ్ పర్యవేక్షణ కోసం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో పీఎల్‌సీ-స్కాడా వ్యవస్థ
అంతర్జాతీయ ప్రమాణాలతో శంషాబాద్ విమానాశ్రయంలో ఆల్-వెదర్ సేవలు



హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మరో కీలక మైలురాయిని చేరుకుంది. ఎయిర్‌పోర్టులోని ప్రధాన రన్‌వే 09=ను అత్యంత అధునాతన క్యాట్-III ఆఎ రేషన్లకు అనుగుణంగా విజయవంతంగా అప్‌గ్రేడ్ చేసినట్లు జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ అధికారికంగా ప్రకటించింది. ఈ ఆధునికీకరణ ద్వారా ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ విమానాల రాకపోకలను నిరంతరాయంగా కొనసాగించే ఎసులుబాటు లభించింది.ఁ ముఖ్యంగా శీతాకాలంలో ఎదురయ్యే దట్టమైన పొగమంచు, వర్షాలు లేదా అత్యంత తక్కువ దృశ్యమానత ఉన్న సమయాల్లో కూడా విమానాలు సురక్షితంగా ల్యాండింగ్, టేకాఫ్ కావడానికి ఈ క్యాట్-III వ్యవస్థ అత్యంత కీలకంగా వ్యవహరిస్తుంది. గతంలో తక్కువ విజిబిలిటీ కారణంగా విమానాలను ఇతర నగరాలకు మళ్లించడం లేదా గంటల తరబడి ఆలస్యంగా నడపడం వంటి సమస్యలు తలెత్తేవి. ఈ అప్‌గ్రేడ్‌తో అలాంటి సమస్యలకు చెక్ పడటమే కాకుండా, ప్రయాణికులకు మరింత సమర్థవంతమైన, నమ్మదగిన సేవలు అందుబాటులోకి వస్తాయని ఎయిర్‌పోర్ట్ వర్గాలు తెలిపాయి. ఈ ఆధునీకరణ ప్రాజెక్టులో భాగంగా రన్‌వేపై అత్యాధునిక క్యాట్-III కంప్లైంట్ లైటింగ్ సిస్టమ్‌తో పాటు స్టాండ్ మానూవ్రింగ్ గైడెన్స్ లైట్స్, అధునాతన మానిటరింగ్ వ్యవస్థలను అమర్చారు. వీటికితోడు, ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ నుంచి రన్‌వే లైటింగ్ నెట్‌వర్క్‌ను నిరంతరం పర్యవేక్షించేందుకు, నియంత్రించేందుకు వీలుగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన PLC-SCADA ఆధారిత కేంద్రీకృత వ్యవస్థను కూడా విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ సమగ్ర 'ఆల్-వెదర్' ఏవియేషన్ అప్‌గ్రేడ్‌తో శంషాబాద్ విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల ప్రమాణాలను మరింత పటిష్టం చేసుకుంది. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో సైతం ఎయిర్‌క్రాఫ్ట్ కార్యకలాపాలను ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని జీహెచ్ఐఏఎల్ అధికారులు స్పష్టం చేశారు.



హైదరాబాద్‌లో లోన్ యాప్ వేధింపులకు కానిస్టేబుల్ బలి
లోన్ యాప్ వేధింపులు తాళలేక కానిస్టేబుల్ ఆత్మహత్య
రూ. 40 వేల అప్పు కోసం తీవ్రంగా వేధించిన నిర్వాహకులు
నగ్న ఫోటోలు పంపుతామని బెదిరించడంతో మానసిక వేదన
ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్‌లో ఓ పోలీస్ కానిస్టేబుల్ లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. తీసుకున్న రూ. 40,000 అప్పు చెల్లింపు ఆలస్యం కావడంతో, నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడటంతో ఈ విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కొండాపూర్ బెటాలియన్‌లో పనిచేస్తున్న శ్రీను మహేశ్వరం మండలం, హర్షగూడలో నివసిస్తున్నారు. నాలుగు నెలల క్రితం ఓ మొబైల్ లోన్ యాప్ ద్వారా శ్రీను రూ. 40,000 అప్పు తీసుకున్నారు. సకాలంలో అప్పు చెల్లించలేకపోవడంతో యాప్ ఏజెంట్లు ఆయనను వేధించడం మొదలుపెట్టారు. దీపావళి సెలవుల్లో కూడా గంటగంటకూ ఫోన్లు చేస్తూ తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. అప్పు వెంటనే చెల్లించకపోతే, శ్రీను, ఆయన భార్య నగ్న చిత్రాలను మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు పంపుతామని బెదిరించారు. ఈ బెదిరింపులతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన శ్రీను, పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. లోన్ యాప్ నిర్వాహకులు, రికవరీ ఏజెంట్ల పాత్రపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇన్‌స్టంట్ లోన్ యాప్‌ల దూకుడు వైఖరి, వ్యక్తిగత డేటాను అక్రమంగా వాడుకుంటూ రుణగ్రహీతలను వేధించే తీరుకు ఈ ఘటన మరోసారి అద్దం పడుతోంది.

ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

ఏఐ డేటా సెంటర్.

– పశ్చిమగోదావరి జిల్లాలో రావలి స్పిన్నర్స్ పరిశ్రమ విస్తరణకు రూ. 237 కోట్లు.

భూముల కేటాయింపు.. ఇతర నిర్ణయాలు

నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో హెటెరో గ్రూపునకు 173.82 ఎకరాల భూమి కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జగ్గయ్యపేటలో 30 ఎకరాల్లో మహిళా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భోగాపురంలో రిలయన్స్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 24.96 ఎకరాల భూమి కేటాయించేందుకు అంగీకరించింది. విజయవాడలో 15 మెగావాట్ల సామర్థ్యంతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనను ఆమోదించింది. రాష్ట్రంలో పారిశ్రామిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ఉద్యోగావకాశాలు పెంచడం, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం దిశగా ఈ నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.



అనంతసాగర్ చెరువులో మొసళ్ల సంచారం..
భయాందోళనలో స్థానికులు

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అనంతసాగర్ చెరువులో మొసళ్ల సంచారం
చెరువు మధ్యలోని గుట్టపై మొసలి ప్రత్యక్షం కావడంతో భయాందోళనలో ప్రజలు
వారం రోజుల క్రితం సమీపంలోని రోడ్డు దాటుతూ కనిపించిన మరో మొసలి
పశువులు నీటి కోసం వెళ్లే క్రమంలో దాడులు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన
మొసళ్లను బంధించి మంజీరా నదికి తరలించాలని అటవీ శాఖకు గ్రామస్తుల విజ్ఞప్తి

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ చెరువులో మొసళ్ల సంచారం స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. చెరువు పరిసరాల్లో తరచూ మొసళ్లు కనిపిస్తుండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా మంగళవారం నాడు కూడా చెరువు నడిబొడ్డున ఉన్న ఒక మట్టి దిబ్బపై మొసలి సేదతీరుతూ కనిపించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సుమారు వారం రోజుల క్రితం కూడా చెరువు సమీపంలోని రోడ్డుపై ఒక మొసలి వెళ్లడాన్ని వాహనదారులు, గ్రామస్తులు గమనించారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండటంతో చెరువు పరిసర ప్రాంతాల్లో తిరగాలంటేనే ప్రజలు హడలిపోతున్నారు. ఈ చెరువు వద్దకు రైతులు తమ పశువులను నీటి కోసం తోలుకెళుతుంటారు. అలాగే నిత్యం గ్రామస్తుల రాకపోకలు కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఎటువైపు నుంచి మొసలి దాడి చేస్తుందోనని పశువుల కాపరులు, స్థానికులు తీవ్ర భయంతో గడుపుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి దాడులు గానీ, ప్రమాదాలు గానీ జరగనప్పటికీ.. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. మొసళ్లు నీటిలో నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి సైతం సంచరిస్తుండటం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఈ పరిస్థితిపై అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. చెరువులో ఉన్న మొసళ్లను సురక్షితంగా పట్టుకుని, వాటిని సమీపంలోని మంజీరా నదిలోకి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటేనే తమకు, తమ పశువులకు రక్షణ ఉంటుందని స్థానిక రైతులు కోరుతున్నారు.

కరువు సాయంను వెంటనే ప్రకటించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్ డిమాండ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 10(వాయిస్ టుడే): సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నేడు భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరువు వల్ల ఉపాధి కోల్పోతున్న మరియు పంట నష్టం తో ఇబ్బంది పడే రైతులను కార్మికులను ఆదుకోవాలనే డిమాండ్ తో నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ జిల్లాలోని ఐదు మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం వల్ల అక్కడి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 15 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కరువు వల్ల ఉపాధి కోల్పోయే పట్టణ ప్రాంత కార్మికులకు విభిజి రాంజీ ద్వారా ఉపాధి హామీని కల్పించాలని ,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు ఉచితంగా అందించాలని, పంట నష్టపోయే రైతులకు కుటుంబానికి 50వేల రూపాయలు తక్షణ సహాయాన్ని ప్రకటించాలని, మంచినీటికి కొరత లేకుండా ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ను నిరంతరాయంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని పిలిచి తీసుకున్నటువంటి అభిప్రాయాలను తక్షణమే అమలు పరచాలని కేవలం సమావేశాలు నిర్వహించి ప్రకటనలకు పరిమితం కాకుండా చేతల్లో చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్ని కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ఎల్ నినో అనే కరువు వల్ల నష్టపోతున్నది పేద, మధ్య తరగతి వరకు ప్రజలేనని కానీ దానికి ప్రధాన కారణం పర్యావరణ కాలుష్యం అని ఆ పర్యావరణ కాలుష్యానికి మైనింగ్ మరియు అడవుల నరికివేత వల్లే నని అన్నారు. అడవులను నరికివేసి, మైనింగ్ చేసే పెట్టుబడిదారులు అధిక లాభాలు అర్జిస్తూ పర్యావరణ కాలుష్యానికి కారణమై పేద ప్రజలకు నష్టం చేకూరుస్తున్నారని కావున కేంద్ర ప్రభుత్వం పర్యావరణ కాలుష్య కారకులైనటువంటి పెట్టుబడిదారీ వర్గాలపై పన్నులను పెంచి, పేద ప్రజలపై ఉన్న పన్నును తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నీటి లభ్యత లేని రాష్ట్రాలకు మిగులు ఉన్న రాష్ట్రాల నుండి మంచినీటిని సరఫరా చేసి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణ ప్యాకేజీని ప్రకటించి ప్రజలలో మనోధైర్యాన్ని నింపి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం పైనే ఉన్నదని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులను అందించాలని బ్లాక్ మార్కెట్ కి కారణమైనటువంటి నూతన వ్యవసాయ చట్టాలను రద్దుచేసి రైతాంగానికి ఉపయోగపడేలా చట్టాలను చేయాలని పట్టణ ప్రాంత ప్రజలకు కూడా ఉపాధి హామీ ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కరువును రాష్ట్ర ప్రభుత్వముల పై వదలకుండా కేంద్రమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

అనంతరం జిల్లా డిప్యూటీ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చైతన్య గీతాలను ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డిజి సాయిల్ గౌడ్, కే ఏసురత్నం ,కే ధర్మేంద్ర మరియు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి అన్వర్,జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మి, రచ్చ కిషన్, కృష్ణ, సత్యప్రసాద్ ,వి శ్రీనివాస్, నిమ్మల నరసింహులు మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు హైమావతి ,మాధవి జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేంద్ర ప్రసాద్, అమరావతి బాబు, యాదగిరి ,దశరథ్, కాసర్ల నాగరాజు, బాపిరాజు , ఈశ్వర్, రాములు గౌడ్, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, వి వెంకటాచారి గౌరవ అధ్యక్షులు ప్రవీణ్ మహిళా సమైక్య నాయకురాలు గిరిజ, మహాలక్ష్మి లతా, నర్సమ్మ, సువర్ణ, కవిత, అనసూయ, జిల్లా పార్టీ నాయకులు వెంకటేష్, బాలరాజు, బాపిరాజు, నాగరాజు, ఇస్తారి, మహేష్, చంద్రయ్య, సత్యనారాయణ, బాబు,సదానందం, అజీమ్, కృష్ణ, నర్సయ్య లతో పాటు వందలాది మంది కార్యకర్తలు హాజరయ్యారు.



కుత్బుల్లాపూర్ అభివృద్ధికి మరో ముందడుగు..

రూ.60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

కుత్బుల్లాపూర్ నవంబర్ 10(వాయిస్ టుడే) గాజులరామారం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు హెచ్ఏఎల్ ఈస్ట్, హెచ్ఏఎల్ వెస్ట్ కాలనీలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు హెచ్ఏఎల్ కాలనీ నుంచి ఆదర్శ్ నగర్ వరకు లింక్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు , సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జి. సృజన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని, కనీసం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ, ఇప్పటివరకు సుమారు రూ.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ అధినేత డిడీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ పాటు హెచ్ఏఎల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆంజనేయులు,వేణుగోపాల్ రెడ్డి, జగన్ గౌడ్, అలీ భాయ్, యాదగిరి, జేబీఎస్ మూర్తి, వేణు ప్రసాద్, వెంకటసుబ్బయ్య, రాంబాబు మరియు స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి , ఇంద్ర సేన రెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్,యం సాగర్, సుజిత్ రెడ్డి తదితరుల తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్ర అభివృద్ధే లక్ష్యం..


ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లకు రూ.3.89 కోట్ల నిధులు మంజూరు

- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్థానికుల సూచనలు, సలహాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు.రామంతాపూర్, ఉప్పల్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పరమేశ్వర్ రెడ్డి రూ.3.89 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఆయా కాలనీ సంక్షేమ సంఘాలకు మంగళ వారం పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అభివృద్ధి అనేది కేవలం హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించేలా ఉండాలన్నదే తమ అభిమతమని ఆయన పేర్కొన్నారు. ప్రతి కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సహకారంతో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు అవసరమైన కొత్త పనులకు నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా తీసుకుని ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని మందుముల పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా రామంతపూర్,ఉప్పల్ డివిజన్ లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.



విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం: బండి రమేష్

విదేశీ విద్యకు అర్హత సాధించిన విద్యార్థికి ప్రభుత్వ ఆర్థిక సాయం పత్రం అందజేత

కూకట్‌పల్లి: నవంబర్ 10(వాయిస్ టుడే): విద్యకు మాత్రమే సమాజాన్ని మార్చగలిగే శక్తి ఉందని, అలాంటి విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే బీసీ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద విదేశీ విద్యకు అర్హత సాధించిన రౌలకోల వంశీకి ప్రభుత్వం ఆర్థిక సాయం మంజూరు చేసింది. ఈ మేరకు మంగళవారం పార్టీ కార్యాలయంలో బండి రమేష్ సంబంధిత మంజూరు పత్రాన్ని విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడవచ్చన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు తిరిగి మాతృదేశానికి వచ్చి తమ ప్రతిభను దేశాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. విద్యార్థి వంశీని అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, నాగార్జున, శ్రీనివాస్ బాబు, మస్తాన్ రెడ్డి, క్రాంతి, లక్ష్మయ్య, బాలరాజు, రమణ, ఆసిఫ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరిలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ భారీ ధర్నా

ఉద్యమకారులకు ప్రత్యేక యాప్‌ను వెంటనే విడుదల చేయాలి

వారంలోగా స్పందించకుంటే ఉద్యమం తీవ్రతరం

జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి హెచ్చరిక

నేరేడ్‌మెట్, నవంబర్ 10: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మల్కాజిగిరి నియోజకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నేరేడ్‌మెట్ చౌరస్తా వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ప్రత్యేక యాప్‌ను తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికీ 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల గౌరవ వేతనం, అధికారిక గుర్తింపు కార్డు ఇవ్వాలని, అలాగే 100 ఎకరాలలో ‘అమరుల స్మృతి వనం’ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే వారం రోజుల్లో ఉద్యమకారుల యాప్‌ను తీసుకురాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నా సమయంలో ఉద్యమకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ, ఉద్యమ గీతాలు ఆలపించి పరిసర ప్రాంతాలను హోరెత్తించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ నాయకులు అన్వర్ పటేల్, మోత్కూరు మల్లేష్, బి.ఎన్. జాంబవ్, ఆలకుంట కృష్ణ, రాజు గౌడ్, ఐలయ్య, జి. యాదగిరి, శ్రీశైలం చారి, రవీంద్ర చారి, బండ నర్సింగ్, అంకం సతీష్, అమర్, కొప్పుల కృష్ణ, లావణ్య, వి. అరుణ, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, శ్రీలత, వెంకటేష్, పెంటయ్య, పి. సుశీల, ఏ. సుశీల, పుట్ట విజయ, రేణుక, పి. కమల మరియు పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.




మానవ సేవే మాధవ సేవగా ఉచిత వైద్య, సామాజిక సేవలు

అంబర్‌పేట హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, శిక్షణ కార్యక్రమాలు

పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం రాజేందర్‌పటేల్ గౌడ్

కాచిగూడ, నవంబర్ 10: మానవ సేవే మాధవ సేవ భావనతో పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు అంబర్‌పేట హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ శ్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హూరాస్‌పేంట్ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో నిరుపేదల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆధునిక పరికరాలతో బీపీ (రక్తపోటు), షుగర్ (మధుమేహం) వంటి సాధారణ వైద్య పరీక్షలతో పాటు జనరల్ చెకప్‌లను అనుభవజ్ఞులైన నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఉచితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఉచిత శిక్షణ కేంద్రాలు: వైద్య సేవలకే పరిమితం కాకుండా, సమాజంలో మహిళలు, పేదల ఆర్థిక వికాసానికి ట్రస్ట్ బోర్డు తరఫున లక్షలాది రూపాయల ఖర్చుతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఉచిత యోగా శిక్షణ సెంటర్, మహిళలకు స్వయం ఉపాధి కల్పించే కుట్టు శిక్షణ (టైలరింగ్), ఉచిత మెహిందీ డిజైనింగ్ శిక్షణ వంటి పలు కోర్సులను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుత కాలంలో పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడం ఎంతో సవాలుతో కూడుకున్న విషయమని, అయినప్పటికీ ప్రజలకు సేవ చేయడంలో లభించే ఆత్మతృప్తి మరెందులోనూ లభించదని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ అరుదైన అవకాశాన్ని కాచిగూడ మరియు పరిసర ప్రాంతాలలోని పేద ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉపయోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



కైసర్‌నగర్‌లో 2BHK ఇళ్ల పట్టాలు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం పరిధిలోని కైసర్‌నగర్‌లో 2దీఒఖ ఇళ్లకు సంబంధించి గతంలోనే మంజూరైనప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కొర్వి లక్ష్మి, మమతా, గౌసియా బేగమ్‌లకు 2దీఒఖ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ షఫీ, వలీభాయ్, సరితా యాదవ్, యాద్గిరి తదితరులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
బుధవారం 11 నవంబరు 2026



ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ నవంబర్ 10(వాయిస్ టుడే): విద్యార్థుల ప్రేమాభిమానాలు, ఉపాధ్యాయుల ఆత్మీయత, ఘన సత్కారాల నడుమ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్‌లో జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి.చిన్నారుల ఆప్యాయత, ఉపాధ్యాయుల అభిమానం, ఆశీస్సులు, చిరునవ్వులతో ఈ వేడుక మరపురాని మధుర జ్ఞాపకంగా నిలిచింది. విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైన ఆనందకర క్షణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రేమాభిమానాలే జీవితంలో లభించే గొప్ప బహుమతులు!



కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లో కలుషిత తాగునీటి సరఫరా..

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా? : కొల్లా శంకర్

నెల రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: వాటర్ బోర్డు డీజీఎం

కూకట్‌పల్లి, నవంబర్ 10(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లోని ఎల్ఐజీ కాలనీలో గత కొన్ని నెలలుగా కలుషిత తాగునీటి సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను జనసేన కూకట్‌పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన సూచనల మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి కోఆర్డినేటర్ కొల్లా శంకర్ స్థానికులతో కలిసి వాటర్ బోర్డు డీజీఎం త్రినాథరావును కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా కొల్లా శంకర్ మాట్లాడుతూ.. నీటి సరఫరా ప్రారంభమైన మొదటి పది నిమిషాల పాటు దుర్వాసనతో కూడిన మురుగునీరు వస్తోందని, ఆ తర్వాతే తాగునీరు సరఫరా అవుతోందని తెలిపారు. కలుషిత నీటి కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై డీజీఎం త్రినాథరావు సానుకూలంగా స్పందిస్తూ నెల రోజుల్లోగా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటిని వృథా చేయకుండా అధికారులకు సహకరించాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆళ్ల నరేంద్ర, పుప్పాల అంజి, దాసరి వెంకట్‌తో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.



జెకే పెన్నర్ పరిశ్రమలో యూనియన్ ఎన్నికల హాల్చల్

పోటాపోటీనా తలపడుతున్న బి ఆర్ టియు, సిఐటియు, హెచ్ఎంఎస్ యూనియన్‌లు

12 తారీఖున జరిగే యూనియన్ ఎన్నికలలో బిఆర్ టియు గంట గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి.

జెకె పెన్నర్ పరిశ్రమలో గేట్ మీటింగ్ నిర్వహించిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకులు రాంబాబు యాదవ్, యాదగిరి యాదవ్

పఠాన్ చేరు (వాయిస్ టుడే): పటాన్ చెరు పరిశ్రమక వాడలో ఉన్న జెకెపిన్నర్ పరిశ్రమలో జరగనున్న యూనియన్ కార్మికుల ఎన్నికల కోసం బి ఆర్ టి యు యూనియన్ రాష్ట్ర కార్మిక నాయకులు గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది, కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి. అనంతరం ఇరువురు మాట్లాడుతూ ఈనెల 12 తారీఖున జెకె పేన్నార్ పరిశ్రమలో జరిగే యూనియన్ కార్మికుల ఎన్నికల నేపథ్యంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గౌరవ అధ్యక్షునిగా వ్యవహరిస్తూ బి ఆర్ టి యు యూనియన్ కార్మిక అధ్యక్షునిగా రాంబాబు యాదవ్ ని గెలిపించాలని జెకె పెన్నార్ పరిశ్రమలో పనిచేస్తున్న 250 కార్మికులతో గేట్ మీటింగ్ సమావేశం నిర్వహిస్తూ మాట్లాడారు, మీ సహాయ సహకారాలతో మనం గెలవగానే కార్మికుల సమస్యలే మా ఏజెండా, కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం,కార్మికుల ఐక్యత మా బలం, మన భవిష్యత్తు కోసం మన కుటుంబాల అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగుతాము అని వారు అన్నారు, మన కార్మికులకు ముందుగా ఉన్న సమస్య క్యాంటీన్, ఉద్యోగ భద్రత, ట్రాన్స్ పోర్ట్ సమస్య,ఈఎస్ఐ, పిఎఫ్ సమస్య,బోనస్ సమస్య లతో పాటు మన కార్మికులు ఇక్కడ నివసిస్తున్న ప్రాంతంలో ఏదైనా సమస్య వస్తే మన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా మీకు సేవ చేస్తామని వారు అన్నారు, రాజకీయంలో యూనియన్ ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమే మేము ఓడిన గెలిచిన 24 గంటలు మీ మధ్యన ఉంటూ మీకు ఏ సమస్య వచ్చినా మేము మీ వెంట ఉంటామని వారు చెప్పారు, 250 మంది కార్మికులకు చిన్న విన్నపము, రేపు 12 వ తారీఖున జరిగే యూనియన్ కార్మిక ఎన్నికలలో గంట గుర్తు మీద ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కార్మికులతో అన్నారు. ఈ కార్యక్రమంలో జెకె పేన్నర్ బి ఆర్ టి యు యూనియన్ జనరల్ సెక్రెటరీ తిరుపతి గౌడ్, యూనియన్ కమిటీ సభ్యులు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దారుణం

ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు

ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి..
బీజేపీ భారీ నిరసన



కూకట్‌పల్లి: నవంబర్ 10(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం లో కేపీహెచ్‌బీ పరిధిలోని ప్రభుత్వ భూములతో పాటు కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలాలను వేలం వేయవద్దని డిమాండ్ చేస్తూ బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రెస్‌మీట్ నిర్వహించి ప్రభుత్వ భూముల వేలం ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఏర్పాటు సమయంలోనే భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్కులు, క్రీడా మైదానాలు, ఇతర ప్రజోపయోగ సదుపాయాల కోసం ఎమినిటీస్ స్థలాలను కేటాయించారని గుర్తుచేశారు. అలాగే ట్రక్ పార్కింగ్ అవసరాల కోసం కేటాయించిన భూములను ఇప్పుడు వేలం వేయడం సరికాదన్నారు. ఇప్పటికే జనసాంద్రత అధికంగా ఉన్న కూకట్‌పల్లిలో ప్రజలకు పార్కులు, క్రీడా మైదానాలు, పచ్చదనం వంటి సదుపాయాలు మరింత అవసరమని పేర్కొన్నారు. ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం దారుణమని, ఆదాయం కోసం విలువైన ప్రభుత్వ ఆస్తులను విక్రయించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్తులను విక్రయించి లబ్ధి పొందాలనే ధోరణిని ప్రభుత్వం అవలంబిస్తోందని విమర్శించారు. ప్రజల అవసరాలు, భవిష్యత్తు తరాల ప్రయోజనాలను విస్మరించి తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు సహించరన్నారు. కేపీహెచ్‌బీ ప్రభుత్వ భూములు, హుడా ట్రక్ పార్క్ స్థలాల వేలం ప్రక్రియను తక్షణమే నిలిపివేసి, ఆ భూములను ప్రజా అవసరాలకే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలు తమ ఆందోళనలను ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు సమర్పించారు. ఆయన వారి సమస్యలను సావధానంగా విన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బహదూర్‌పల్లిలో రూ. 2 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



కుత్బుల్లాపూర్ నవంబర్ 10(వాయిస్ టుడే) 294 డివిజన్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలుమార్లు బస్తీ బాట కార్యక్రమం నిర్వహించి నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు సమస్యలు అధికారులకు తెలియజేసి అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు

294 డివిజన్ బహదూర్‌పల్లి పరిధిలోని పలు కాలనీలకు సంబంధించి లిసుమారు రూ. 2 కోట్లలినిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు అయి, పనులు ప్రారంభం కావడం జరిగింది. కాలనీలకు 2 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరు కిషోర్ రెడ్డి 294 డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఏళ్ల తరబడి రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. పనులు నాణ్యతతో, త్వరగా పూర్తి చేస్తాం"బి అని తెలిపారు.



ఆధ్యాత్మికంగా నలుగురికి సాయపడాలి

బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

నాచారం (వాయిస్ టుడే): జీవితంలో ఆధ్యాత్మికంగా నలుగురికి ఉపయోగపడే విధంగా సాయపడాలని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి పేర్కొన్నారు. ఈ మేరకు హనుమకొండలో విశ్వబ్రాహ్మణ జాతిరత్నం మద్దోజు కోదండరాములు ప్రభావతి దంపతుల 50 సంవత్సరాల వివాహ మహోత్సవం, కోదండరాములు 75వ జన్మదినం సందర్భంగా వసంతోత్సవ కార్యక్రమం శ్రీకర్, నిషా, మద్దోజు శ్రీహర్ష, స్రవంతి, శ్రావణి, రాజు దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గణేష్ చారి, జయలక్ష్మి, అరవింద్ కుమార్, హారిక, రాము, మానస, భారతమ్మ, జయేందర్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా పోస్టల్ డిపార్ట్‌మెంట్లో కోదండరాములు సేవలు అందించి విరమణ పొందిన తర్వాత కూడా ఆధ్యాత్మికంగా నలుగురికి సహాయపడడం గొప్ప విషయమన్నారు. ఒక సంఘసంస్కర్తగా తన జీవితాన్ని స్వార్థకం చేసుకొని ఎంతోమందికి ఆదర్శంగా నిలబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రఘువీరారెడ్డి, రంగారావు, లింగమూర్తి, యాకుబ్ రెడ్డి, గణపతి రెడ్డి, లింగారెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో రఫ్ సెట్ సిద్ధాంతంపై కార్యశాల

కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ రంగాలలో అనిశ్చితిని పరిష్కరించడానికి సూచనలు



పఠాన్ చేరు (వాయిస్ టుడే): వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్ (డీఎస్) రంగాలలో అనిశ్చితిని పరిష్కరించడానికి, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి విద్వత్ మార్పిడిని ప్రోత్సహిస్తూ, వినూత్న విధానాలను ప్రోత్సహించే అర్థవంతమైన ఒకరోజు కార్యశాలను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ (జీఎస్ఎస్) మంగళవారం నిర్వహించింది. రఫ్ సెట్ సిద్ధాంత వ్యవస్థాపకుడైన ప్రముఖ గణిత, కంప్యూటర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జిడ్జిస్లావ్ పావ్లాక్ (1926-2006) జన్మ శతాబ్దిని పురస్కరించుకుని, జీఎస్ఎస్ లోని గణిత, గణాంక శాస్త్ర విభాగం 'ఏఐ, డీఎస్ కోసం రఫ్ సెట్ సిద్ధాంతం' శీర్షికన దీనిని ఏర్పాటు చేసింది. అనిశ్చితిలో తార్కికత యొక్క గణిత పునాదులకు ప్రొఫెసర్ పావ్లాక్ చేసిన మార్గదర్శక కృషిని గౌరవించడం, సమకాలీన కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ లో రఫ్ సెట్ సిద్ధాంతం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశం. ఈ కార్యశాలలో హైదరాబాదు విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ మాజీ సీనియర్ ప్రొఫెసర్ సి.ఆర్. రావు; అదే విభాగానికి చెందిన ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మోయిజ్; హైదరాబాదులోని ఎంజీఐటీ లోని సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.వి. రజనీకాంత్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వారు రఫ్ సెట్ సిద్ధాంతం యొక్క సైద్ధాంతిక పునాదులు, అభివృద్ధి చెందుతున్న అనువర్తనాలపై తమ జ్ఞానాన్ని, పరిశోధన అనుభవాలను, విలువైన అంతర్దృష్టులను సదస్యులతో పంచుకున్నారు. సాంకేతిక సమావేశాలలో రఫ్ సెట్ సిద్ధాంతం యొక్క ప్రాథమిక భావనలు, గణిత పునాదులు, అట్రిబ్యూట్ రిడక్షన్, ఫీచర్ సెలక్షన్, రూల్ ఇండక్షన్, గ్రాన్యులర్ కంప్యూటింగ్, నాలెడ్జ్ డిస్కవరీ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ కోసం హైబ్రిడ్ రఫ్ సెట్ మోడళ్ల యొక్క ప్రాథమిక భావనలు, గణిత పునాదులను ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ చర్చలు, అభివృద్ధి చెందుతున్న పరిశోధన ధోరణులను, కృత్రిమ మేధస్సు, తెలివైన నిర్ణయాలు తీసుకోవడంలో రఫ్ సెట్ ఆధారిత విధానాల యొక్క సంభావ్య అనువర్తనాలను కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. వివిధ విభాగాలకు చెందిన అధ్యాపక సభ్యులు, పరిశోధకులు, పీజీ విద్యార్థులు ఈ కార్యశాలలో పాల్గొని, నిపుణులతో సంభాషించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం భావనాత్మక అవగాహనను బలోపేతం చేయడానికి, తెలివైన డేటా విశ్లేషణలో ఆచరణాత్మక అనువర్తనాలను అన్వేషించడానికి, అంతర్ విషయ పరిశోధన, సహకారాన్ని పెంపొందించడానికి ఒక విలువైన వేదికను అందించింది. ఈ కార్యశాల ప్రారంభోత్సవానికి జీఎస్ఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రెజా అధ్యక్షత వహించారు. గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ దీనిని నిర్వహించగా, డాక్టర్ డి. మల్లికార్జున రెడ్డి, డాక్టర్ నాయర్ రమ్య రవీంద్రన్ సమన్వయం చేశారు.

రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఐదు గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

దేగాం గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 10: రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. మంగళవారం బైంసా మండలంలోని దేగాం, వాలెగాం, కుంసర, కామోల్, వానల్పాడ్, తిమ్మాపూర్, గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బహిరంగ మార్కెట్లో ధర తక్కువగా ఉంటే రైతాంగానికి మద్దతు ధర కల్పించేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ రకం వరికి క్వింటాలకు 2461రూపాయల ధర, బి గ్రేడ్ రకం క్వింటాలుకు 2441 రూపాయల ధర, 7 సన్న రకాలకు అదనంగా క్వింటాలుకు 500 బోనస్ ఉంటుందన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభించి, ఆయన రైతులను సన్మానించారు. ఎల్. ని నో ప్రభావంతో రైతులు నష్టాల్లో ఉన్నారని, ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

దేగాం గ్రామంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అదేవిధంగా 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మహిళా షెడ్డు భవనాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చిత్తబుట్టలను పంపిణీ చేశారు. అంతకుముందు బిజెపి నాయకులు కిష్టయ్య కుమారుని వివాహం కావడంతో వారింటికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు భోజరెడ్డి గాయపడంతో వారిని ఎమ్మెల్యే పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ జడ్పీటీసీ సోలంకే భీమ్రావు, బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మారెడ్డి, సర్పంచ్లు అశోక్, చిన్నయ్య, నాగలక్ష్మివినోద్, సంజీవ్ , కుంసర సర్పంచ్, గంగాధర్ పటేల్, అశోక్, సుధాకర్ చందర్ పటేల్, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.

కామోల్లో బిజెపి నాయకునికి పరామర్శ.



ఆశా సమస్యలను పరిష్కరించకుంటే డిసెంబర్ 15 నుండి సమ్మె బాట పడతారు: రొండి శ్రీనివాస్

వేములపల్లి నవంబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక మాయ మాటలు చెప్పి గద్దెరెక్కినటువంటి పరిస్థితి ఆ సందర్భంగా ఆశలకు ఎన్నో ఆశలు చూపించిన ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేని పరిస్థితి ఇప్పటికైనా ఆశల గురించి ఆలోచించి డిసెంబర్ 15 లోపు వీల సమస్యలను పరిష్కరించాలి లేనియెడల సమ్మెబాట పడతారు ఎందుకంటే గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజలందరికీ అనునిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నటువంటి ఆశలు కేవలం 9,900 తోటి జీవనం కొనసాగాలి అంటే కొనసాగే పరిస్థితి లేదు ఒకవైపు నిత్యవసర వస్తువుల పెరుగుదల మరోవైపు పాలకుల ఒత్తిడిలు ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగానే వారికి ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలి అని చెప్పి సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా వారి హామీలను నెరవేర్చకుంటే మరో ఉద్యమ రూపం దాల్చే అవకాశం ఉన్నది ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు విగ్నేశ్వరి సుజాత రజిత నాగమ్మ ఝాన్సీ రేణుక దేవయాని మంగమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



భైంసాలో ముత్తూట్ ఫైనాన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)నవంబర్ 10 : భైంసా పట్టణంలోని భవానీ నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ హాజరై నూతన బ్రాంచ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నూతన బ్రాంచ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ, గ్రామ ప్రజలకు ఆర్థిక సేవలు మరింత చేరువ కావడానికి ఈ బ్రాంచ్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, మండల సీనియర్ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు!

విద్యార్థుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తక్షణమే వీడాలి -- ప్రభుత్వం బాధ్యత వహించాలి

అడ్వకేట్ జగన్ మోహన్ బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)నవంబర్ 10 : బాసర ట్రిపుల్ ఐటీలో చదువుకుంటున్న వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నెలకొన్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ పాలనా నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. విద్యార్థులకు కనీసం స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, సరైన వసతి సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి ఏర్పడటం అత్యంత బాధాకరం. విద్యార్థులు చదువుకోవాల్సిన విద్యాసంస్థలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆందోళన చెందాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడింది? విద్యార్థుల తాగునీరు, ఆహారం, వసతి వంటి కనీస అవసరాలను తీర్చడం కూడా ప్రభుత్వానికి సాధ్యం కావడం లేదా!? బాసర ట్రిపుల్ ఐటీ కేవలం ఒక విద్యాసంస్థ కాదు. వేలాది పేద బహుజన కుటుంబాల ఆశలు,పేదప్రజల ఆకాంక్షలకు ప్రతీక. అలాంటి సంస్థలో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు ఉన్నాయనే ఫిర్యాదులు వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు ఎందుకు తక్షణ చర్యలు తీసుకోవడం లేదు? ముఖ్యమంత్రి!!విద్యాశాఖ మంత్రి!!ఉన్నత విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా బాధ్యతతో స్పందించాలి. విద్యార్థుల సమస్యలపై ప్రకటనలు చేయడం కాదు, క్షేత్రస్థాయిలో పరిష్కారాలు చూపించాలని అన్నారు. విద్యార్థులకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం సంభవించినా, ప్రాణనష్టం జరిగినా బాధ్యత ఎవరిది? ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోగలదా? అని విమర్శించారు! విద్యార్థుల ప్రాణాల విషయంలో ఇకపై కాలయాపనకు తావులేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు.



ముమ్మరంగా కొనసాగుతున్న నిర్మల్ రైతు గర్జన సభ ఏర్పాట్లు

కనీవినీ ఎరుగని రీతిలో నిర్మల్ సభ - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 10: నిర్మల్ పట్టణంలో రేపు నవంబర్ 11న జరగబోయే కేటీఆర్ రైతు గర్జన సభ ఏర్పాట్లను ఈరోజు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మరియు మాజీ మంత్రి జోగు రామన్న , మాజీ ఎంపీ బాల్క సుమన్ నిర్మల్ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి ఖానాపూర్ ఇంచార్జి జాన్సన్ నాయక్ తో కలిసి పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ . ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. కనీవినీ ఎరుగని రీతిలో రేపు నిర్మల్ లో రైతు గర్జన సభ జరుగబోతుందని, నిర్మల్ లో గులాబీ హవా పుంజుకోనుందని స్పష్టం చేశారు.



మాటేగం గ్రామంలో శ్రీ వైభవ్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం

ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 10 : మాటేగం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వైభవ్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంక్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా మాటేగం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఇంధన సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నిర్వాహకులు పాల్గొన్నారు.

గోపూజ కార్యక్రమం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం



మక్తల్ నవంబర్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: పవిత్ర కార్తిక మాసం ను పురస్కరించుకొని మంగళవారము మండల పరిధిలోని పసుపుల గ్రామ సమీపంలో నీ అనకులం గోకులం క్షేత్రంలో రాధాకృష్ణ బట్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన గోమాత పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన అక్షేత్రంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరము గోమాత పూజనిర్వహించి ఈ ప్రాంతంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ పవిత్ర మైనటువంటి కార్తీకమాసంలో గోమాత పూజలు నిర్వహించడం చాలా పవిమిత్రమైనకార్యమన్నారు గోశాలను నిర్వహణ చేయడము చాలా కష్టతరమైనదని అయినప్పటికీ నిర్వాహకులు ముందుకు సాగడము నిజంగా వారికి ఆ భగవంతుడు కల్పించిన అదృష్టమన్నారు అనంతరం నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేలను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదన్న అందజేశారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాధాకృష్ణ బట్ రఘు ప్రసన్న బట్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు శ్రావణ్ కుమార్ శివారెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం

ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 10 : ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో గల అంగన్వాడీ పాఠశాల వద్ద చిన్నారులకు రెండో విడత పుస్తకాలు మరియు బెల్టులను కౌన్సిలర్ నిమ్మల రమేష్ గారు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందాలనే ఆశయంతో, వారి అవసరాలకు అనుగుణంగా ఎల్లప్పుడూ సహకారం అందిస్తాము అని ఈ సందర్భంగా కౌన్సిలర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ తోట సత్యం,వార్డ్ అభివృద్ధి సభ్యులు అడ్డగట్ల రాజన్న,లింగాల రాములు రామ్ భీమన్న , లింగాల లక్ష్మణ్, ఏన్నం ఆనంద్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



తల్లి వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన ఏలేటి సతీష్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 10 : ఏలేటి సతీష్ రెడ్డి గారి తల్లి స్వర్గీయ ఏలేటి లక్ష్మి రెడ్డి వర్ధంతి సందర్భంగా, ఆమె జ్ఞాపకార్థం సతీష్ రెడ్డి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు భోజనం వడ్డించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏలేటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు మనకు జన్మనివ్వడమే కాకుండా జీవితానికి విలువలు, సంస్కారాలు నేర్పిస్తారని అన్నారు. తన తల్లి వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకాలను స్మరించుకుంటూ, వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా వృద్ధులకు సేవ చేయాలని ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఏక్తా వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ ముజాహిద్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాజిద్ రాథోడ్, జహెద్, అఫ్రోజ్ మొయిజ్, అమాన్ తదితరులు పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా ఏలేటి లక్ష్మి రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.



శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన సాధుల నగర్ గ్రామానికి చెందిన కర్రె మల్లేశం స్వామి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : శబరిమలకు సాదుల నగర్ గ్రామం నుండి పాదయాత్ర గారు బయలుదేరిన కర్రె మల్లేశం స్వామి ఈ సందర్భంగా మల్లేశం స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దగ్గరికి పాదయాత్రగా వెళ్లడం నాకు ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు అయ్యప్ప స్వామి వారు అందర్నీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆయన ఆ స్వామి వారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

నిర్మల్లో ఏసీబీకి చిక్కిన కమిషనర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)నవంబర్ 10 : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఒక వ్యక్తి నుండి లంచం తీసుకుంటుండగా బైంసా ఇంచార్జ్ కమిషనర్ సంతోష్ యాదవ్ ను పట్టుకున్నారు. బైంసాలో ఒక కాంట్రాక్టర్ కు చెందిన చెందిన రూ. 2.60 లక్షల బిల్లు మంజూరు చేసి విషయంలో రూపాయలు 50,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ డిఎస్పి మధు తెలిపారు. నిర్మల్ లోని హోటల్ వద్ద రూపాయలు 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
బుధవారం 11 నవంబరు 2026



సమిష్టి భాగస్వామ్యంతో ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమిద్దాం!

- రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి!

- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా నవంబర్-10 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా ఏలినినో ప్రభావం ఉందని దాని ప్రభావాన్ని ప్రజలు రైతులు అలాగే అందరణం కలిసికట్టుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచనలు చేశారు. భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని రైతులు ఎవరు వరి ధాన్యాన్ని పండించవద్దని ఆరు తడి పంటల వైపు మొగ్గు చూపాలని అన్నారు. వరికి బదులు మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, పత్తి, తదితర పంటలు వేయాలని తద్వారా ఎక్కువ నీరు అవసరం లేకుండా అధిక దిగుబడి పొందవచ్చునని సూచించారు. సర్పంచులు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జనవరి మాసం వరకే విపరీతమైన ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినపాల ప్రకాష్ రావు, తాహసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లకు శ్రీకారం

- రైతులు ఆరుతడి పంటలను వేయాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా నవంబర్-10 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం నరసయ్యపల్లి బొంతకుంటపల్లి,గర్రెపల్లి,భూపతిపూర్,నారాయణపూర్ ఎలిగేడు గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన ఇరవై నాలుగు గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని అలాగే సూపర్ ఎల్నినో కారణంగా భూగర్భ జలాలు రోజు రోజుకూ అడుగంటుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సమృద్ధిగా పండే మొక్కజొన్న మక్కలు, శెనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు మండలంలో ఐకేపీ సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు ఐదు వందల బోనస్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ధాన్యం కొనుగోళ్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు చేశారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్లు, సింగిల్ చైర్మన్లు, డైరెక్టర్ లు పలు గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, రైతులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా అభివృద్ధి పనుల పరిశీలన

- పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా నవంబర్-10 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ఉన్న పల్లె దవాఖానాలో చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, సుల్తానాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నిర్వహణ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవతో పల్లె దవాఖానా అభివృద్ధి కోసం నిధులు కేటాయించడంతో ఈ పనులు చేపడుతున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, దవాఖానాలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిర్ణీత ప్రమాణాల ప్రకారం పనులు పూర్తి చేయాలని తెలిపారు.

పల్లె దవాఖానాల ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత మెరుగ్గా అందేలా అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని, ఇందుకోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

వైసీపీ నాయకుడు నాగార్జున యాదవ్‌పై కూటమి నేతల ఘాటు విమర్శలు

(వాయిస్ టుడే)కృష్ణాజుల్లా/గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, నియోజకవర్గ అభివృద్ధిపై వైసిపి అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ చేసిన వ్యాఖ్యలపై కూటమి నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు దొంతు చిన్నా, విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు గోడళ్ల చిన రామారావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, పెద్ద అవుటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మున్నా రామకృష్ణ, మచిలీపట్నం పార్లమెంటు కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుధాకర్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి, ఎంపీటీసీ చిమాట రవివర్మ, మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో కూటమి స్పష్టమైన ఆధిపత్యం ప్రదర్శించిందని నాయకులు తెలిపారు. మొత్తం 91 స్థానాలకు గాను 64 స్థానాలను కూటమి గెలుచుకుందని, నాలుగు జడ్పీటీసీ స్థానాల్లో మూడింటిని కైవసం చేసుకుందని పేర్కొన్నారు. ఒక్క జడ్పీటీసీ స్థానంలో మాత్రమే కూటమి అభ్యర్థి చిగురుపాటి కుమారస్వామి స్వల్ప తేడాతో వెనుకబడ్డారని చెప్పారు. ఓట్ల లెక్కింపుపై సందేహాలు ఉండటంతో చట్టబద్ధంగా రీకౌంటింగ్ కోరామని, అది తమ ప్రజాస్వామ్య హక్కు అని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలు చించివేయడం, కౌంటింగ్ సమయంలో విద్యుత్తు నిలిపివేసి అక్రమాలకు పాల్పడటం వంటివి తాము చేయలేదని అన్నారు. అలాంటి చరిత్ర ఉన్న వైసిపి నాయకులు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.వైసిపి నాయకులు అవినీతి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని కూటమి నేతలు విమర్శించారు. గత పదేళ్లలో గన్నవరం నియోజకవర్గంలో మట్టి తవ్వకాలు, చెరువుల ఆక్రమణలు, పేకాట క్లబ్బులు, కోడిపందాలు, కబ్జాలు, సెటిల్మెంట్లు మాత్రమే జరిగాయని ఆరోపించారు. నాటి ఎమ్మెల్యే



వల్లభనేని వంశీ హయాంలో చోటుచేసుకున్న అక్రమాలను ప్రశ్నించిన నాయకుల ఇళ్లపై దాడులు చేయించి, వారిని జైలుకు పంపిన చరిత్ర వైసిపి దే అని గుర్తుచేశారు. అవినీతి గురించి మాట్లాడే ముందు గతంలో జరిగిన వ్యవహారాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని విమర్శిస్తున్న యాక్ నాయకులు ప్రసాదంపాడు రహదారిని పరిశీలించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఆ రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నా అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు. యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయించారని తెలిపారు. దీంతో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతగా ఆ మార్గానికి 'యార్లగడ్డ మార్గ్' అని పేరు పెట్టుకున్నారని వివరించారు. నియోజకవర్గంలో చేసిన వందల కోట్ల అభివృద్ధి పనులు వైసీపీ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే విమర్శలు చేయడం తగదన్నారు. బీసీ సామాజికవర్గాల పేరుతో కులాల మధ్య విభేదాలు సృష్టించేందుకు నాగార్జున యాదవ్ ప్రయత్నిస్తున్నారని జనసేన నాయకుడు చిమాట రవివర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా అండగా నిలిచిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని గుర్తుచేశారు. తాను బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో ఇతర సామాజికవర్గాల అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ యార్లగడ్డ వెంకట్రావు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. గుంటూరు నుంచి వచ్చి ఎవరో రాసిచ్చిన మాటలను విలేకరుల సమావేశాల్లో చదువుతూ వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని నాగార్జున యాదవ్ కు హితవు పలికారు. కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను సహించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి, అవినీతి అంశాలపై వైసీపీ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు రావాలని కూటమి నేతలు సవాల్ విసిరారు. వ్యక్తిగత విమర్శలు మాని ఆధారాలతో మాట్లాడాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గ ప్రజలకు ఎవరు ఏం చేశారో తెలుసని, అభివృద్ధి విషయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.




కుటుంబానికి ఆర్థిక భరోసా.. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా

- ప్రతి ఒక్కరూ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 10 వాయిస్ టుడే: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న ఇటువంటి ప్రభుత్వ బీమా పథకాలు ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తాయని పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డుకు చెందిన బండారి రాజకుమార్ గత ఏడాది ఫిబ్రవరి నెలలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన తల్లిదండ్రులైన బండారి మొండయ్య, పోషక్కలకు ఏకైక కుమారుడు రాజ్ కుమార్ సుల్తానాబాద్‌లోని భారతీయ స్టేట్ బ్యాంక్ ఎస్‌బీఐ లో ఉన్న తన పొదుపు ఖాతాకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం కింద బీమా చేయించుకున్నారు.ఈ బీమా పథకం ద్వారా ఆయన మరణానంతరం కుటుంబానికి రావాల్సిన రెండు లక్షల బీమా పరిహారాన్ని మంగళవారం బ్యాంకు అధికారులతో కలిసి వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా వంటి పథకాలు అనుకోని ప్రమాదాలు, కుటుంబ పెద్దల మరణం వంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాల ద్వారా అందుబాటులో ఉన్న ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన పెంచుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యాన్ని పొందాలని సూచించారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఇటువంటి పథకాల్లో చేరడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.



29వ రోజుకు చేరిన NHM ఉద్యోగుల సమ్మె.. ఉద్యోగ రెగ్యులేషన్ చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎనీవీ) కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరింది. తమ సేవలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్న ఉద్యోగులు, ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 33 జిల్లాల్లో 78 క్యాడర్ల పరిధిలో సుమారు 17,546 మంది చీనవీ సిబ్బంది పని చేస్తున్నారు. ఎన్‌హెచ్‌ఎం జేపీసీ నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ , ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు గత దశాబ్దాలు గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలు, పల్లె దవాఖానలు, మాతా--శిశు సంరక్షణ కేంద్రాల్లో సేవలందిస్తున్న ఉద్యోగుల కు శాశ్వత పరిష్కారం అవసరమని వారు డిమాండ్ చేశారు.రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు వారి డిమాండ్లకు మద్దతు ఇచ్చారు. రెగ్యులేషన్ జరిగితే వేల మంది కుటుంబాలకు ఉద్యోగ భద్రత లభించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అవుతుందని అన్నారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని, సమస్య కు శాశ్వత పరిష్కారం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామంలోని చిరు వ్యాపారులు నిబంధనలు పాటించాలి

సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్

ప్రతి దుకాణానికి గ్రామ పంచాయతీ వ్యాపార లైసెన్స్ తప్పనిసరి



జహీరాబాద్ వాయిస్ టుడే నవంబర్ 10: సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కొల్లూరు గ్రామంలోని చిరు వ్యాపారుల యజమానులతో గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివరాజ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి దుకాణం యజమాని తప్పనిసరిగా గ్రామ పంచాయతీ నుంచి వ్యాపార లైసెన్స్ పొందాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తదితర మత్తు పదార్థాలను విక్రయించరాదని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామ పంచాయతీ గ్రామసభల్లో చేసిన తీర్మానాలకు అనుగుణంగా వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ సహకరించాలని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



జహీరాబాద్ ఈద్గా వద్ద నూతన బోరుబావి ప్రారంభించిన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్

ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ సహకారంతో సమస్య పరిష్కారం

జహీరాబాద్,వాయిస్ టుడే నవంబర్ 10: స్థానిక ఈద్గా ప్రాంగణంలో భక్తుల నీటి అవసరాల నిమిత్తం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన బోరుబావిని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ముఫ్తీ అబ్దుల్ ఖలీల్ సాహెబ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బోరుబావిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, కౌన్సిలర్లు జహంగీర్ ఖురేషీ, మహమ్మద్ జమీల్, మహమ్మద్ అక్రమ్, మహమ్మద్ నిజాం, మహమ్మద్ ఖాదిర్, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. అలాగే ఈద్గా కమిటీ బాధ్యులు అబ్దుల్ మజీద్, మహమ్మద్ ముజాహిద్, మహమ్మద్ మొయిజుద్దీన్, మహమ్మద్ ఇనాయత్ పహిల్వాన్, మహమ్మద్ హిసామ్ పహిల్వాన్, మహమ్మద్ ఫిరోజ్, మహమ్మద్ వసీం, మహమ్మద్ మొయిన్, మహమ్మద్ ఫాసీ, మహమ్మద్ అయూబ్ ఖాన్, యూసుఫ్ ముల్సాబ్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద నీటి సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎంపీకి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు ఘన సన్మానం



భద్రాచలం, నవంబర్ 10 : భద్రాచలం ప్రాంతం నుండి న్యాయవాద వృత్తిలో రాణించి, ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అత్యున్నత న్యాయమూర్తి స్థానాల్లో సేవలందిస్తూ భద్రాచలం పుణ్యక్షేత్రం పేరును రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలందుకొనేలా చేసిన ప్రముఖ విశిష్ట న్యాయమూర్తులకు భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండా వెంకటేశ్వరరావు, దేవరపల్లి నాగేశ్వరరావు లను బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ, మన ప్రాంతం నుంచి న్యాయ వ్యవస్థలో అత్యున్నత పదవులను అధిరోహించి, నిబద్ధతతో, పారదర్శకతతో విధులు నిర్వహిస్తున్న ఇలాంటి గొప్ప న్యాయమూర్తులను సత్కరించుకోవడం మన బార్ అసోసియేషన్‌కు అత్యంత గర్వకారణమని అన్నారు. అలాగే, ఇదే భద్రాచలం ప్రాంతంలో జన్మించి, ఇక్కడి వాతావరణంలో వికసించి నేడు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా అత్యున్నత బాధ్యతలు నిర్వర్తిస్తున్న జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ , జస్టిస్ ముమ్మనేని సుధీర్‌కుమార్ ల విశేష సేవల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ కొనియాడారు. భద్రాచలం ప్రాంతం నుండి ఇలాంటి ఎందరో మహానుభావులు న్యాయ వ్యవస్థలో అత్యున్నత శిఖరాలను అధిరోహించడం ఈ ప్రాంత ప్రజలందరికీ గర్వకారణమని తెలిపారు. అనంతరం హైకోర్టు న్యాయవాది పి.వి. కృష్ణమాచారి సభనుద్దేశించి మాట్లాడుతూ, న్యాయవాద వృత్తి యొక్క విలువలను చాటుతూ, కక్షిదారులకు సత్వర న్యాయం అందించడంలో ఈ న్యాయమూర్తులు అనుసరిస్తున్న తీరు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భద్రాచలం పుట్టినిల్లు నుంచి వెళ్లి రాష్ట్ర స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వీరి ప్రస్థానం యువ న్యాయవాదులకు ఆదర్శప్రాయమని కొనియాడారు.

సన్మానితుల అభిప్రాయాలు: ఈ సన్మానాన్ని స్వీకరించి సన్మాన గ్రహీత మండా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "మనం అడుగుపెట్టి, న్యాయవాద విద్యను అభ్యసించిన ఈ పుణ్యక్షేత్రంలో తోటి మిత్రులు, బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించడం అపురూపమైన అనుభూతి. ఇక్కడ నేను అలవర్చుకున్న క్రమశిక్షణ, వృత్తి ధర్మమే నన్ను ఈ స్థానానికి చేర్చాయి. న్యాయస్థానంలో ఎంతటి ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ, మన మూలాలను, జన్మభూమిని ఎన్నటికీ మరచిపోలేము. నన్ను ఇంతటి ప్రేమతో సత్కరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. మరో సన్మాన గ్రహీత దేవరపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ, "నేడు నాకు లభించిన ఈ సన్మానం నాకు వ్యక్తిగతంగా దక్కిన గౌరవంగా భావించడం లేదు; ఇది మన భద్రాచలం బార్ అసోసియేషన్ యొక్క ఉన్నత సంస్కృతికి నిదర్శనం. నేను ప్రాక్టీస్ చేసిన ఈ ప్రాంగణం నుండి న్యాయమూర్తిగా ఎదిగి, మళ్లీ ఇక్కడి వారితోనే సన్మానం అందుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చింది. బాధ్యతాయుతమైన ఈ మార్గంలో సమాజానికి మరింత సేవ చేయడానికి మీ అందరి ఆప్యాయతానురాగాలే నాకు పెద్ద బలం. భద్రాచలం బార్ అసోసియేషన్ కుటుంబానికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని తెలిపారు. ఈ అభినందన సన్మాన సన్మాన కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి శ్రీనివాసన్ ,ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, హైకోర్ట్ న్యాయవాది పీవీ కృష్ణమాచారి సీనియర్ న్యాయవాదులు ఎస్.కె. అక్తర్, పసుపులేటి రాంబాబు, ముత్యాల రామచంద్రయ్య, (కిషోర్) కే. అరుణశ్రీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ప్రత్యామ్నాయ పంటల వైపు ముందుకు వెళ్లాలి

వరి సాగు చేయవద్దు

ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పు ధాన్యాలు వేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10 (వాయిస్ టుడే): గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు నగర్ లో కేతు బచావో అభియాన్ ఎల్ నినో ప్రభావం కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల ఆయిల్ పామ్ మొక్కలు నాటిన పలువురు రైతులను సన్మానించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యం లో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరి సాగు చేయవద్దని సూచించారు. వరి సాగు చేస్తే నీరు భారీగా అవసరమని వెల్లడించారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పొడి ఎండ వాతావరణంతో రాను రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వివరించారు.గంభీరావుపేట మండలంలో గత ఏడాది భూగర్భ జలాలు 5.96 మీటర్ల లోతులో ఉండేవని, ఈ ఏడాది 8.39 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయని తెలిపారు. దీంతో గత నెలలో విద్యుత్ వినియోగం 25 శాతం పెరిగిందని వెల్లడించారు. రైతులు మంచి ఆదాయం వచ్చే.. నీటిని తక్కువగా వినియోగించే పంటలు సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ లో మొదటి మూడు ఏండ్లు అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్, మొక్కలు ఇస్తామని తెలిపారు. వీటి సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు వాడి నీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆయిల్ ఫామ్ కు టన్ను ధర ప్రస్తుతం 22 వేల 658 ఉందని వెల్లడించారు. అలాగే జిల్లాకు దగ్గర్లోనే సిద్దిపేటలో జిల్లాలో ఆయిల్ ప్లాన్ ఫ్యాక్టరీ ఉందని వివరించారు. ఆయిల్ ఫామ్ ఉత్పత్తులు సేకరించే కేంద్రం మండలంలోనే ఉందని గుర్తు చేశారు.జిల్లాలో గత సీజన్లో అవగాహన సదస్సులు, కార్యక్రమాలతో 40 వేల ఎకరాల వరకు వరి సాగు తగ్గిందని, 700కు పైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులోకి వచ్చిందని తెలిపారు. పంటల మార్పిడితో నేలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇల్లు, వ్యవసాయ క్షేత్రాల వద్ద నీటి, విద్యుత్ వృథాను అరికట్టాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుత సూపర్ ఎల్ నినో ప్రభావంతో రైతులు నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పిట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



అలనాటి జ్ఞాపకాలకు అద్దం పట్టిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్

ఘనంగా నాస్టాల్జియా వేడుకలు

పాత తరం జీవనశైలికి సరికొత్త అనుభూతి

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): గత కాలపు మధుర జ్ఞాపకాలను,ఆనాటి జీవన విధానాలను,సంప్రదాయాలను నేటి తరానికి పరిచయం చేస్తూ నిర్వహించిన నాస్టాల్జియా కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు.స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్,ప్రైమరీ క్యాంపస్ ఎస్ 6 క్యాంపస్ లో వేడుకగా నిర్వహించిన నాస్టల్జియా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒకప్పుడు ప్రజల నిత్యజీవితంలో భాగమైన వస్తువులు,రవాణా సాధనాలు,సమాచార వ్యవస్థలు,వినోద పరికరాలు,ఆహారపు అలవాట్లు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చెప్పారు.ఒకప్పటి గ్రామీణ జీవనానికి ప్రతీకలైన బావి,చేతిపంపు, పాతకాలపు గృహాలు,సాంప్రదాయ వంటపాత్రలు,వివిధ రకాల గృహోపకరణాలు సందర్శకులకు ఆనాటి జీవితాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారని కొనియాడారు.ఆనాటి ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబించేలా ప్రాచీన నాణేలు, పాతకాలపు కరెన్సీ,నాణేల మార్పిడి విధానం ఏర్పాటు చేయడం విశేష ఆకర్షణగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

ఘనంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ స్వర్ణలత దంపతుల వివాహా వార్షికోత్స వేడుకలు

లయన్స్ క్లబ్,గౌరిశెట్టి చారిటబుల్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ చేసిన మేయర్ దంపతులు



కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ స్వర్ణలత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు.నగరంలోని వెంకటేశ్వర టెంపుల్ చౌరస్తాలో లయన్స్ క్లబ్ కరీంనగర్ పౌండేషన్ ఆధ్వర్యంలో వివాహ వార్షికోత్సవం సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ దంపతులు అన్నదాన వితరణ చేశారు.అనంతరం నగరంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో గౌరిశెట్టి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హాస్పిటల్ లో ఉండే రోగులు వారి బంధువులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ స్వర్ణలత దంపతులు అన్నదానం చేశారు.



రాజ్యసభలో ఎవరుంటారు?

ఛైర్మన్ గా ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు?

ఢిల్లీ టూర్ లో మీరు ఏం నేర్చుకున్నారు?

శ్రీ ప్రతిభ విద్యార్థులతో ముచ్చటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ శ్రీ మహాశక్తి ఆలయం వద్ద జగిత్యాల జిల్లా మల్యాల చౌరస్తాలోని శ్రీ ప్రతిభ స్కూల్ విద్యార్థులు కలిశారు.ఇటీవల ఈ విద్యార్థులంతా ఢిల్లీ,ఆగ్రా టూర్ వెళ్లొచ్చారు.ఈ పర్యటనలో భోజన, వసతి,రవాణా సౌకర్యాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కల్పించారు. పార్లమెంట్,ప్రధానమంత్రి సంగ్రాలయం,ఆగ్రా వంటి అనేక చారిత్రాక ప్రదేశాలకు పంపించారు. తమ టూర్ విజయవంతంగా ముగించుకుని వచ్చిన ఆయా విద్యార్థులు కేంద్ర మంత్రిని కలిశారు.మీ వల్లే మా టూర్ విజయవంతమైంది.మీ సహకారంతో పార్లమెంట్, ప్రధానమంత్రి సంగ్రాలయం సహా అనేక చారిత్రాక ప్రదేశాలను చూడగలిగాం అని పేర్కొంటూ క్రుతజ్ఞుతలు తెలియజేశారు.ఢిల్లీ పర్యటనలో ఏమైనా లోటుపాట్లున్నాయా? అని ఆయా విద్యార్థులను కేంద్ర మంత్రి ఆరా తీశారు.ఎలాంటి లోటుపాట్లు లేవని, భోజన,వసతి,రవాణ సౌకర్యాలన్నీ అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మీరంతా కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.అక్కడున్న ఓ విద్యార్థి ఢిల్లీలో మీ ఇల్లు చాలా బాగుంది అని చెప్పడంతో కేంద్ర మంత్రి స్పందిస్తూ మీ తల్లిదండ్రులంతా ఓటేసి గెలిపించడంవల్లే నేను ఎంపీనయ్యాను.ప్రధానిమోదీ నన్ను కేంద్ర మంత్రిని చేయడంవల్లే అట్లాంటి అధికారిక నివాసంలోకి వెళ్లగలిగాను.మీరు కూడా కష్టపడి ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తే పెద్దయ్యాక ఎంపీ అయ్యే అవకాశాలున్నాయి.ముఖ్యంగా మహిళలకు రాబోయే రోజుల్లో చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను మోదీగారు కల్పించబోతున్నారు. ఇక్కడున్న అమ్మాయిలంతా కష్టపడి చదువుకుని ప్రజలకు సేవ చేస్తే ఎంపీ సీట్లు కూడా దక్కే అవకాశాలున్నాయని చెప్పారు.



ఆత్మకూర్ (ఎస్) మండలంలో EWS సర్టిఫికెట్ల జారీపై సమగ్ర విచారణ జరిపించాలి

అర్హతలు పరిశీలించకుండా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు స్పందించాలి -- తగుళ్ళ జనార్దన్ యాదవ్

సూర్యాపేట జిల్లా నవంబర్ 11 (వాయిస్ టుడే):- సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండల రెవెన్యూ అధికారికి జుడో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సర్టిఫికెట్ల జారీ విషయంలో నిబంధనలు పాటించడం లేదని, అర్హత లేని వారికి కూడా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించాలని, మంగళవారం నాడు వినతి పత్రం అందజేసిన జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ యాదవ్. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హతలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే జుడో సర్టిఫికెట్లు జారీ చేయాలి అని వారన్నారు. మండలంలో సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, ఈ నేపథ్యంలో ఎంతమందికి జుడో సర్టిఫికెట్లు జారీ చేశారు, వారి ఆదాయ, ఆస్తుల వివరాలను ఏ విధంగా పరిశీలించారు, అర్హత ప్రమాణాలను పాటించారా, అనే అంశాలపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని వారు కోరారు. జుడో కోటా అనేది ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి మాత్రమే వర్తించాలి. ఎవరైనా అనర్హులు తప్పుడు వివరాలతో సర్టిఫికెట్లు పొందినట్లు అయితే వాటిని వెంటనే రద్దు చేసి, నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆత్మకూర్ (ఎస్) మండల తహసీల్దార్ జుడో సర్టిఫికెట్ల జారీపై సమగ్ర విచారణ చేపట్టాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. విద్య, ఉద్యోగ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండాలని, అర్హులకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఈ అంశంపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా న్యాయబద్ధమైన విచారణ చేపట్టాలని జన సేవా సమితి డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఏర్పుల రవి తదితరులు పాల్గొన్నారు.



నేర నియంత్రణపై నిఘా ఉంచుతూ.. ప్రజలకు మెరుగైన సేవలందించాలి

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10 (వాయిస్ టుడే): ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను సమీక్షించారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ..నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.స్టేషన్ పరిధి లో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించడం తో పాటు స్టేషన్ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచాలని, కేసులకు సంబంధించిన వాహనాలను భద్ర పరచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామాల్లో రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ యే లక్ష్యంగా ప్రతి రోజు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతా యుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ ఉపేంద్ర చారి, లక్ష్మతి, సిబ్బంది ఉన్నారు.



ఘనంగా లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): ఉద్యోగ సమయంలో కెమిస్ట్రీ ఆచార్యుడిగా,ఎన్సిసి కంపెనీ కమాండర్‌గా,లయన్స్ క్లబ్ నాయకుడిగా,సామాజిక సేవకుడిగా,పాఠ్య పుస్తక రచయితగా,మోటివేషనల్ స్పీకర్‌గా,వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా బహుముఖ ప్రతిభను కనబర్చిన లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి చూపిన శ్రద్ద మరువలేనిదని శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను కరీంనగర్ పట్టణంలో నిర్వహించి మాట్లాడుతూ విశ్రాంత ప్రిన్సిపాల్‌గా రాష్ట్రవ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో విద్యార్థి యువతకు మార్గనిర్దేశం చేస్తూ,కాలమిస్ట్‌గా, పుస్తకాలు రచయితగా,కవిగా, పలు స్వచ్ఛంద సంస్థల నాయకుడిగా నిరంతరం సేవలు అందిస్తూ యువతకు దారి దీపంగా నిలిచారని తెలిపారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి దంపతులను శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్ ఈ రమేష్,లయన్ కె రాజేందర్ కెడ్డి,లయన్ ఎం మహేందర్,లయన్ డి తిరుపతి రెడ్డి,లయన్ ఎస్ మనోహరాచారి, లయన్ ఎన్ వేణుగోపాల్,లయన్ కోట సత్యం,లయన్ పి సురేందర్, లయన్ సురేశ్,లయన్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - విజయ కోసం..
హైదరాబాద్
బుధవారం 11 నవంబరు 2026



ఘనంగా శ్రీహిత చిల్డ్రన్స్ హాస్పిటల్ 15వ వార్షికోత్సవ వేడుకలు

నగరంలో అత్యాధునిక పిల్లల వైద్య సేవలు అందిస్తున్నాం

చైర్మన్ డాక్టర్ నార్ల మహేందర్

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): నగరంలో చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజలఆదరాభిమానాలను పొందుతున్న శ్రీహిత చిల్డ్రన్స్ హాస్పిటల్ విజయవంతంగా 15 సంవత్సరాల వైద్య సేవలను పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది.ఈ వేడుకలకు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నార్ల మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తున్న వైద్య సంస్థగా 15 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషంగా, ఉందని,ఈ ప్రయాణం వెనుక ఎంతోమంది సహకారం,కృషి,ప్రోత్సాహం ఉన్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యం,వారి భవిష్యత్తు విషయంలో వైద్యులు మరింత శ్రద్ధ,బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న రోజుల్లో మరింత ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తూ, అనుభవజ్ఞులైన వైద్యులు,నిపుణులైన సిబ్బంది సహకారంతో చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నార్ల శ్రీలత,నార్ల మహేందర్, బుస సందీప్ వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,ఉద్యోగులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



త్వరలో కరీంనగర్‌లో లక్ష మందితో మహా పాదయాత్ర

మహా పాదయాత్రకు హాజరు కానున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్

దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా అంగరంగ వైభవంగా పాదయాత్రకు ఏర్పాట్లు

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీతో కేంద్ర మంత్రి బండి సంజయ్ భేటీ

జన సమీకరణ,మహాపాదయాత్ర ఏర్పాట్లపై చర్చ

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): సర్ పేరిట రాజ్యాంగ సంస్థలపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు నిర్వహించే పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో కనీవినీ ఎరగని రీతిలో మహా పాదయాత్రను సక్సెస్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు.అందులో భాగంగా కనీసం లక్ష మందితో కరీంనగర్ లో మహా పాదయాత్ర చేసేందుకు సిద్దమయ్యారు.గాంధీ సర్కిల్, వైశ్యా భవన్ నుండి టవర్ సర్కిల్ మీదుగా కమాన్ దాకా నిర్వహించే ఈ మహా పాదయాత్రలో లక్ష మందితో కలిసి నితిన్ నబీన్,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు,బండి సంజయ్ అడుగులో అడుగు వేయనున్నారు.ఈ నేపథ్యంలో మహా పాదయాత్ర ఏర్పాట్లపై చర్చించేందుకుఎంపీ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీ నేతలతో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు. కరీంనగర్,సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపీ,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, గంగాడి క్రిష్ణారెడ్డి, సీనియర్ నేతలు కోమల అంజనేయులు, గుగ్గిళ్ళ రమేష్,నల్లాల ఓదేలు,మోహన్ రెడ్డి,బోయినిపల్లి ప్రవీణ్ రావు,గుజ్జ శ్రీను,కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,కోహెడ వెంకన్న,తిరుపతిరెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ నితిన్ నబీన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా కరీంనగర్ పేరు మారుమోగేలా మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.సర్ పై కాంగ్రెస్,ఇండీ కూటమి పేరుతో విపక్షాలు లేనిపోని దుష్ప్రచారం చేస్తూ ఎన్నికల సంఘాన్ని నీరుగార్చే కుట్రలతో రాజ్యంగ సంస్థలపై దాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ విషయంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే నితిన్ నబీన్ కరీంనగర్ వస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్ర ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని కనీసం లక్ష మంది ఈ యాత్రకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.పార్టీ కార్యకర్తలు, ప్రజలు కూడా హాజరుకానున్న నేపథ్యంలో పోలింగ్ బూత్ కేంద్రాల నుండి శక్తి కేంద్రాలు, మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలని కోరారు.మీడియా, సోషల్ మీడియా ద్వారా మహా పాదయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

నగరంలో ప్రతి డివిజన్ లో అంతర్గత రోడ్లు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): నగర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఈ ప్రయత్నానికి ప్రజలు సహకరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి గల్లీలో అంతర్గత రహదారులను ఏడాదిలోపు నిర్మించాలని నిర్ణయించామని వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా 50వ డివిజన్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదిగిరి సునీల్ రావు,స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు,మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ లతో కలిసి జ్యోతినగర్ ప్రాంతంలో రూ 79 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన ఆర్.సీ.సి డ్రైన్ మరియు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, నాయకులు గుగ్గిళ్ళ రమేష్,ప్రజా ప్రతినిధులు,అధికారులు,డివిజన్ వాసులు పాల్గొన్నారు.

డంప్ యార్డ్ సమస్య మూడు ప్రధాన పార్టీల పాపమే

గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): నగర ప్రజల ఆరోగ్యాలతో బిజెపి, కాంగ్రెస్,బీఆర్ఎస్ మూడు ప్రధాన రాజకీయ పార్టీలు చెలగాటమాడుతున్నాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు.ఆయన మాట్లాడుతూ అధికారం మారుతోంది నాయకులు మారుతున్నారు.కానీ కరీంనగర్ ప్రజలకు డంపింగ్ యార్డ్ కష్టాలు మాత్రం తీరడం లేదు.రీసైక్లింగ్ పేరుతో వ్యాపారాలు కాదు డంప్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం చూపించండి అన్నారు.కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి, మొన్నటి వరకు నగర పాలక సంస్థలో అటు రాష్ట్రంలో అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ పార్టీకి కరీంనగర్ ప్రజల ఆరోగ్యం విషయం పట్టింపు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు డంప్ యార్డ్ తరలింపు విషయంలో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తుందని అన్నారు.ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తరువాత మరో మాట చెప్పడం ఈ మూడు పార్టీల నాయకులకు అలవాటుగా మారిందని వీళ్ళు కరీంనగర్ ప్రజలకు చేసిందేమిటో చెప్పాలి.ప్రజలు దుర్వాసనతో, కాలుష్యంతో, అనారోగ్య భయాలతో ఇబ్బందులు పడుతున్న వీరికి ఎందుకు ప్రజలు గుర్తుకు రావడం లేదు. డంప్ యార్డ్ సమస్యపై ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు,ప్రజలకు మీరు ముగ్గురు ప్రజా ప్రతినిధులుగా మీరు చూపించే పరిష్కారం ఎమిటో కరీంనగర్ నగర ప్రజలకు చెప్పాలి.చెత్త రీసైక్లింగ్ పేరుతో కోట్ల రూపాయలు ప్రజల డబ్బులను దోపిడీ చేసేందుకు అవకాశంగా మార్చు కోవాలని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి కొందరి ప్రయోజనాలకు వేదికగా మార్చడాన్ని తెలంగాణ రక్షణ సేన చూస్తూ ఊరుకోదు.గతంలో బీఆర్ఎస్ పాలనలో కీలకంగా ఉన్న వ్యక్తులు నేడు బీజేపీ పార్టీలో ఉన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించలేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ సమస్యపై తీసుకున్న చర్యలు శూన్యం.స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ డంప్ యార్డ్ కు వెళ్ళి ప్రజలకు ఇచ్చిన హామీల కూడ అమలుకు నోచుకోలేదు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ను తెచ్చిన డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారం దొరక లేదని.కరీంనగర్ ప్రజలు మీకు ఓట్లు వేసింది మీ రాజకీయ ఆధిపత్యం కోసం కాదని ఆరోగ్యంతో కూడిన అభివృద్ధి కొరకు మిమ్మల్ని ఎన్నుకున్నారని ప్రజల ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తే ప్రజాక్షేత్రంలో మీకు తగిన గుణపాఠం తప్పదని డంప్ యార్డ్ సమస్య పరిష్కారమయ్యే వరకు తెలంగాణ రక్షణ సేన ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా కమిటీ సభ్యురాలు కొర్మి పద్మ,జిల్లా అధికార ప్రతినిధి కుతాడి శ్రీనివాస్,జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి పోన్నం శిరీష,జిల్లా ఎంబిసి అధ్యక్షా కార్యదర్శులు శ్రీరాముల రమేష్,దీటి రమేష్,బిసి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేణి రాజేందర్, జిల్లా సీనియర్ నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్,యువజన విభాగం నాయకులు రాగతి సందీప్,నునుగొండ పవన్ ఉన్నారు.

బహిరంగ మద్యపానం,డీజే సౌండ్ సిస్టమ్స్‌పై నిషేధం

డ్రోన్ల వినియోగానికి పోలీసుల అనుమతి తప్పనిసరి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

సభలు,ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా పలు ఆంక్షలను డిసెంబర్ 31 వరకు పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.మహిళలు,కుటుంబాల భద్రతతో పాటు చిన్నారులు, విద్యార్థులు,వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు.కమిషనరేట్ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాన్ని డిసెంబర్ 31 వరకు పొడిగించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించినా,న్యూసెన్స్ సృష్టించినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలో బహిరంగ సభలు,ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించాలంటే సంబంధిత ఏసీపీల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని ఆదేశించారు. ఈ ఉత్తర్వులు కూడా డిసెంబర్ 31 వరకు అమల్లో ఉంటాయి.ప్రజల భద్రత,ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఈ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.ప్రజలు పోలీసుల ఆదేశాలను పాటిస్తూ సహకరించాలని కోరారు.



రాజన్న సిరిసిల్ల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు, పత్తికి రూ.50 వేల పరిహారం చెల్లించాలి.

కలెక్టరేట్ ఎదుట సీపీఐ నాయకుల నిరసన ధర్నా.

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10(వాయిస్ టుడే): ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన నేపథ్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లా ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భం గా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా ఎకరానికి రూ. 30 వేల చొప్పున, పత్తి పంటకు ఎకరానికి రూ. 50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కోరారు. వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పశువులకు అవసరమైన మేతను కూడా ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ నిరసన కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు కడారి రాములు, గుంటి వేణు, తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, దుండ్రుపల్లి రవీందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌యూజేఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వేల్పుల శ్రీనివాస్, సుదుల వెంకటరమణ

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సభ్యులు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

టీఎస్‌జేయూ,ఎన్‌యూజేఐ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడి

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వేల్పుల శ్రీనివాస్,సూదుల వెంకటరమణ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ నియామక విషయాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ,జాతీయ, రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టు సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని నూతన జాతీయ కౌన్సిల్ సభ్యులు తెలిపారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ),నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) సంస్థలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన,సామాజిక, ఆర్థిక సమస్యలను జాతీయ స్థాయి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు,అక్రిడిటేషన్లు, ఆరోగ్య భద్రత,ఇళ్ల స్థలాలు,ఉద్యోగ భద్రత వంటి అంశాలపై సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.తమకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా జర్నలిస్టు సమాజానికి సేవ చేసే అవకాశంగా భావించి పనిచేస్తామని వెల్లడించారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కులు,వృత్తిపరమైన భద్రత,సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎన్‌యూజేఐ చేస్తున్న కృషికి అనుగుణంగా తెలంగాణ నుంచి మరింత క్రియాశీలకంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పడకంటి శ్రీనివాస్,గాండ్ల చంద్రశేఖర్,సుద్దాల భాస్కర్ చిరంజీ తిరుపతి పాల్గొన్నారు.

ఇస్కాన్ మందిరంలో 11 నవంబర్ నుంచి శ్రీమద్ భాగవత కథామృతం ప్రవచనాలు

కరీంనగర్,నవంబర్ 10(వాయిస్ టుడే): ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోవింద మందిరంలో ప్రతి ఏటా నిర్వహించే భాగవత ప్రవచనాలు నవంబర్ 11 నుంచి 17, 2026 వరకు పెద్ద ఎత్తున శ్రీమద్? భాగవత కథామృతం పేరున ప్రవచనాలు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ కరీంనగర్ మందిర నిర్వాహకులు శ్రీ నరహరి ప్రభుజీ అన్నారు. కరీంనగర్ ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో భాగంగా గోవర్ధన పూజ,గోపాష్టమి,గోమాత పూజ, భజనలు,సంకీర్తనలు,మహా ప్రసాద వితరణ నిర్వహిస్తామని తెలిపారు. కార్తీక్ మాస ప్రారంభ వేళ నిర్వహిస్తున్న ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాధా గోవిందుల ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఇస్కాన్ మందిర కమిటీ బాధ్యులు కన్న కృష్ణ,డా ఎల్ రాజభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న భాగవత సప్తాహంలో ఏడు రోజులు సాయంత్రం 6 గంటల నుంచి ప్రవచనాలు,దీపారాధనలు జరుగుతాయని తెలిపారు.ఈ సమావేశంలో కరీంనగర్ ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోవింద మందిర నిర్మాణ కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణ, ముఖ్య సలహాదారులు డా ఎల్ రాజభాస్కర్ రెడ్డి,కో-చైర్మన్లు తుమ్మల రమేష్ రెడ్డి,డా బుర్ర మధుసూదన్ రెడ్డి,కొమురవెల్లి వెంకటేషం,రాళ్లబండి గోపాల్ రెడ్డి, ఇస్కాన్ మందిర భక్తులు పాల్గొన్నారు.

స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

వివిధ విభాగాల పనితీరుపై అధికారులతో సమగ్ర సమీక్ష



కరీంనగర్,నవంబర్ 10 (వాయిస్ టుడే): వెరిఫికేషన్ ప్రక్రియలో జాప్యం లేకుండా వేగవంతం చేయాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశించారు.స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, వివిధ విభాగాలను పర్యవేక్షించే అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో భాగంగా ప్రధానంగా పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఉద్యోగ (జాబ్) ధ్రువీకరణ, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై ఆరా తీశారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,నిర్దేశిత గడువులోగా నిక్కచ్చిగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి ధ్రువపత్రాలు జారీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే సోషల్ మీడియా విభాగం పనితీరు,ఫీల్డ్ అధికారుల కార్యాచరణపై సమీక్షించి,క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సమాచార సేకరణను వేగవంతం చేయాలని ఫీల్డ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.కార్యాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులపై సత్వరమే స్పందించాలని పలు కీలక సూచనలు జారీ చేశారు.ఈ తనిఖీ మరియు సమీక్షా సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్,ఇన్‌స్పెక్టర్ అనిల్, డి.ఎ.వొ.విరాజ్,ఎస్సైలు, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**